

# మనం

చిత్తూరు | తిరుపతి

4 పేజీలు

శనివారం 21, జూన్ 2025




## తోతాపూరి మామిడి పంటకు కి.లో కు అదనంగా

# రూ.4లు గా ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుంది

**టోకెన్ పద్ధతి ప్రవేశపెట్టడం జరిగింది**

**జిల్లాలోని మామిడి రైతులు ఎవరు ఆందోళన చెందొద్దు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



చిత్తూరు, జూన్ 20 : జిల్లాలోని తోతాపూరి మామిడి రైతులను రాష్ట్ర ప్రభుత్వము అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

శుక్రవారం పర్యటనల భాగంగా కార్వేటినగరంలోని అన్నూర్ ఏ బి సి మార్కెట్ కంపెనీ నందు, చిత్తూరు శ్రీరామ్ ఫుడ్ కంపెనీ నందు, పూతలపట్టు లోని గల్లా శ్రీ సన్నిధి మామిడి గుజ్జు పరిశ్రమ నందు, గంగాధర నెల్లూరు మండలంలోని జైన్ కంపెనీ నందు ఆయా కంపెనీల ప్రతినిధులతో, ఆయా కంపెనీలలో యందు మామిడి పంటను పండించిన రైతులతో జిల్లా కలెక్టర్ రైతులు సమస్యలను తెలుసుకున్నారు. కంపెనీ ప్రతినిధులతో ధరల విషయంపై చర్చించారు. కార్వేటి నగరంలోని అన్నూర్ ఏ బీసీ కంపెనీ నందు జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. వాతావరణ పరిస్థితులు, రైతులు తీసుకున్న జాగ్రత్తలు వలన మామిడి దిగుబడి పెరిగిందని తెలిపారు.అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, యుక్రేయన్ యుద్ధం వలన మామిడి పల్ప్ ఎగుమతి అనేది చాలావరకు తగ్గిందని అన్నారు. పక్క రాష్ట్రాలైనటువంటి తమిళనాడు కర్ణాటకలో క్రిష్ణగిరి మార్కెట్ నుంచి మార్కెట్ గుజ్జు పరిశ్రమల నుంచి పార్లే ,కోకోకోలా, పెప్సీ కంపెనీ వాళ్లు ఎక్కువగా కొనుగోలు చేశారని తెలిపారు. దాని కారణంగా గత రెండు సీజన్ లోను గుజ్జు నిల్వలు అలాగే ఉండిపోయాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయిలో ప్రజా ప్రతినిధులు అధికారులు గుజ్జు పరిశ్రమలు ,రైతులు, రైతు సంఘాల నేతలతో సమావేశం నిర్వహించి సమస్యలు తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులు ఎక్కడ కూడా నష్టపోకుండా రైతులకు న్యాయం జరిగేలా మద్దతు ధర ప్రకటించడం జరిగిందని తెలిపారు ప్రాసెసింగ్ యూనిట్ వారు రైతులకు చెల్లించాల్సిన ధర రూపాయలు, మరియు 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రైతులకు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎక్కడ కూడా నష్టపోకుండా ప్రతి రైతు చివరి పంట వరకు అందరినీ ప్రభుత్వము ఆదుకుంటుందని తెలిపారు.రైతులు ఎలాంటి తొందరపాటు లేకుండా పంట కోత కోయవద్దని అలాగే మామిడి పక్వానికి వచ్చిన తరువాత కోయాలని తెలిపారు. చివరి కేజీ వరకు ప్రభుత్వము ప్రతి రైతుకి నాలుగు రూపాయల సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతులు మండీలు, ట్రేడర్స్ గుజ్జు పరిశ్రమల దగ్గరికి తొందరపడి వెళ్ళవద్దని దిగుబడు రాకముందే కోతకోయొద్దని తెలిపారు. అనంతరం గంగాధర మండలంలోని జైన్ కంపెనీ నందు రాంపులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాంపుల వద్ద ఉన్న రైతులతో ర్యాంపుదారులు చెల్లిస్తున్న ధరలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. పూతలపట్టు మండలంలో గల్లా శ్రీ సన్నిధి మామిడి గుజ్జు పరిశ్రమ నందు రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాంపు వద్ద విఆర్వోలను పోలీస్ కానిస్టేబుల్ ను తప్పనిసరిగా ఉంచేలా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతులకు తక్కువ ధర చెల్లించకుండా చూడాలన్నారు. రైతులకు త్రాగునీరు, భోజనం వసతి కల్పించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ర్యాంపుల వద్ద ధరల పట్టిక ఏర్పాటు చేయుచున్నాము. రైతులు ఈ క్రాఫ్ చేయకున్నా మామిడికి అదనపు ధర కల్పించుచున్నామని తెలిపారు. చిత్తూరులోని శ్రీరాం కంపెనీని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ పక్వానికి వచ్చిన కాయలే పరిశ్రమలకు తీసుకురావాలని రైతులకు తెలిపారు. మీకు ఎలాంటి సందేహాలు ఉంటే కంట్రోల్ నంబర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు కలెక్టరేట్లో 9491077325,08572-242777 సంప్రదించవలెనని తెలిపారు.





## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో “యోగాంధ్ర”పై అవగాహన ర్యాలీ

రాయచోటి జూన్ 20 మనం న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో శుక్రవారం నాడు శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం “యోగాంధ్ర”పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీను ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ ఆదర్శ రాజేంద్రన్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు గెస్ట్ ఆఫ్ హానర్గా విచ్చేసిన రాయచోటి ఆర్డీఓ శ్రీనివాసులు గారు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ“అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయడానికి తమ భాగస్వామ్యాన్ని అందించాలి యువత ఈ తరహా ఆరోగ్యకర కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలి” అని తెలిపారుకళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ“యోగ అనేది దివ్యమైన ఔషధం ఇది మన జ్ఞానేంద్రియాలు కర్మేంద్రియాలను నియంత్రించి మనస్సును శుద్ధి చేస్తుంది. యోగ సాధన ద్వారా వాక్శుద్ధి కర్మశుద్ధి లభిస్తాయి దీన్ని అనుసరిస్తే ఉత్తమ వ్యక్తిత్వం మరియు మానసిక ప్రశాంతత సాధ్యమవుతాయి” అని వివరించారుర్యాలీ బస్టాండ్ సర్కిల్ కంసలి వీధి ఠానా కూడలివద్దగా సాగి బంగ్లా సర్కిల్ వద్ద ముగిసింది అనంతరం జాయింట్ కలెక్టర్ గారు విద్యార్థులతో ఆరోగ్య భారత్ సాధన కోసం ప్రమాణం చేయించారుఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినాథ్ రెడ్డి మొహమ్మద్ వాసవి యోగా కేంద్ర సభ్యులు కూనా కృష్ణదేవరాయులు యోగా గురు సుదర్శన్ అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి వీఆర్ విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డా. వి. వెంకటరమణ విభాగాధిపతులు అధ్యాపకులు ఇతర కళాశాలల విద్యార్థులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కోలా ఆనంద్ పుట్టినరోజు వేడుకలు

**వేలాదిగా తరలివచ్చి కోలా ఆనంద్ కి శుభాకాంక్షలు తెల్పిన పార్టీ నాయకులు, అభిమానులు... మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా సెక్రెటరీ**


శ్రీకాళహస్తి జూన్ 20, మనం న్యూస్, ముందుగా శ్రీకాళహస్తీశ్వరా స్వామీవారి దర్శనం చేసుకుని, స్వామీ అమ్మవార్ల ఆశీస్సులుతో ప్రారంభమైన కోలా ఆనంద్ గారి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా వాడవాడలా నుంచి వేలాదిగా వచ్చిన పార్టీల అతీతంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఘనంగా పుట్టినరోజు సందర్భంగా పలువురు దుశ్శాలవులు కప్పి, గజపూలమాలలతో సత్కరించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు కోలా ఆనంద్ గారి పుట్టినరోజు సందర్భంగా పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు కోలాహలంగా నిర్వహించారు.లి

ప్రజా సంక్షేమం కోరే ప్రజా సేవకుడు, నిరంతర శ్రామికుడు, ప్రజల కోసం, ప్రగతి కోసం, నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ప్రజానాయకుడు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ అని పలువురు సిటిజన్లు చర్చించుకుంటున్నారు. అందులో భాగంగానే వాడవాడలా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి అద్భుతమైన పాలన అందిస్తూ ఏడాది కాలం పూర్తి చేసుకుందని, దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల సుధీర్ రెడ్డి ఎంతో అభివృద్ధిని సాధిస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి కోలా ఆనంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రింట్ %ఽ% ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పాటు తితిదే పాలకమండలి సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి, తుడా ఛైర్మన్ శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి, వివిధ ప్రాంతాల్లో నుంచి తరలి వచ్చి పార్టీలకు, కుల మతాలకు అతీతంగా రాష్ట్ర బీజేపీ కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.



## టీడీపీ కార్యాలయంలో నారా భువనేశ్వరి జన్మదిన వేడుక

శ్రీకాళహస్తి, జూన్ 20,మనం న్యూస్. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుక ను ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణ టీడీపీ కార్యాలయం లో బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితా రెడ్డి లు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో టీడీపీపట్టణ అధ్యక్షులు విజయకుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వన్ ఫైల్, వన్ లైఫ్ అనే నినాదంతో రెవెన్యూ శాఖ పనిచేయాలి

**పుట్టుక నుంచి మరణం వరకు ప్రతి అంశంలో ముడిపడిన శాఖ రెవెన్యూ శాఖ**

**పరిపాలనకు వెన్నెముక లాంటి వారు రెవెన్యూ ఉద్యోగులు**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**కలెక్టరేట్లో ఘనంగా రెవెన్యూ డే వేడుకలు**



రాయచోటి జూన్ 20 మనం న్యూస్: వన్ ఫైల్ వన్ లైఫ్ అనే నినాదంతో రెవెన్యూ శాఖ పనిచేయాలని పుట్టుక నుంచి మరణం వరకు ప్రతి అంశంలో ముడిపడిన శాఖ రెవెన్యూ శాఖ అని పరిపాలనకు వెన్నెముక లాంటివాళ్ళు రెవెన్యూ ఉద్యోగులని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు రాయచోటి కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ లో శుక్రవారం ఉదయం రెవెన్యూ డే వేడుకల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ డిఆర్ఓ మసూదన్ రావు ఆర్డీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారుపరిపాలనకు వెన్నెముక లాంటి వారు రెవెన్యూ ఉద్యోగులని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ డే మీ అందరితో కలిసి జరుపుకోవడం చాలా సంతోషకరమని అలాగే రెవిన్యూ సిబ్బంది అందరూ కూడా మంచిగా పని చేసి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు వచ్చే విధంగా భవిష్యత్తులో పనిచేయాలని అన్నారు రెవెన్యూ సిబ్బందికి ఏ పని అప్పచెప్పిన పూర్తిస్థాయి లో శ్రమ పెట్టి ఆలోచించి ఆ లక్ష్యాన్ని చేరుకునే విధంగా ప్రభుత్వ లక్ష్యాలను అందుకునే విధంగా పని చేస్తున్నారని అన్నారు నేను ఈ జిల్లాకు వచ్చినప్పుడు నుంచి గమనిస్తున్నానని ఏ పని చెప్పిన ఆ పని యొక్క దిశ నిర్దేశం చేస్తే ఆ పనిని అనర్గళంగా పని పూర్తి చేసి లక్ష్యాన్ని చేరుకుంటున్నారని తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 26 జిల్లాలలో ప్రభుత్వ పథకాల అమలు తీరులో చాలా పథకాలలో అన్నమయ్య జిల్లా మొదటి స్థానంలో ఉండడం గర్వించదగ్గ విషయమని దీని వెనుక మీ అందరి కృషి కూడా ఉన్నదని తెలిపారు అదేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలలో 60 నుండి 70 శాతం పనులు రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉంటాయని అందులో రెవెన్యూ సమస్యలు కూడా అధికంగానే ఉంటాయని వీటిని పరిష్కరించేందుకు రెవిన్యూ సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలని తెలిపారు వన్ ఫైల్, వన్ లైఫ్ గా రెవెన్యూ సిబ్బంది భావించాలని తెలిపారు రెవెన్యూ శాఖ కు ఉన్నటువంటి గొప్పతనమే కాదు లోపాలను కూడా సరిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు ప్రజలు నుండి వచ్చే రెవిన్యూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖలో జాప్యం ఎక్కువగా ఉందని అపోహను తొలగించు కునేందుకు టెక్నాలజీని ఉపయోగించుకుని ఎప్పటికప్పుడు శిక్షణ పొంది ప్రజల సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఒక నమ్మకాన్ని కలిగించే విధంగా రెవెన్యూ శాఖ సిబ్బంది పనిచేయాలని అన్నారు అదేవిధంగా క్రింది స్థాయి సిబ్బంది రెవెన్యూ శాఖ సేవలు రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాల పై అవగాహన కలిగి ఉండాలని వారి వద్ద వచ్చే ప్రజలకు సరైన గైడ్ చేసి వారి సమస్యను త్వరితగతిన పూర్తి చేసేందుకు సహకరించాలన్నారు అంతేకాకుండా ప్రజలు సమస్యలను తెలిపేందుకు కార్యాలయాలకు వస్తే వాటిని కూర్చోబెట్టి మర్యాదపూర్వకంగా మాట్లాడి వారికి సరైన సలహాలు సూచనలు చేసి ప్రజలను సంతృప్తి పరచి వారికి వారికి భరోసా కల్పించే విధంగా సిబ్బంది పనిచేయాలని తెలిపారు ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ అన్ని శాఖలకు తల్లిలాంటి శాఖ అన్నారు ఏ కష్టం వచ్చినా రెవెన్యూ శాఖ ముందు ఉంటుందన్నారు పరిపాలనలో రెవెన్యూ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తారన్నారు పుట్టకనుంచి మరణం వరకు ప్రతి అంశం రెవెన్యూ తో ముడిపడి ఉంటుందన్నారు రెవెన్యూ శాఖ ఎంత పురాతనమైనది ఏ విధంగా ఏర్పడింది దాని ప్రాముఖ్యత రికార్డులు నిర్వహణ సిబ్బంది పనితీరు క్రమశిక్షణ సమాజంలో వారి ప్రాముఖ్యత భూత భవిష్యత్తు వర్తమానాలలో ఏ విధంగా విధులు నిర్వహించారని విషయాలను సలహాలను సూచనలను సంయుక్త కలెక్టర్ డిఆర్ఓ రాయచోటి ఆర్డిఓ రెవెన్యూ రిటైర్డ్ ఉద్యోగులు తెలిపారు

రెవిన్యూ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ మదనపల్లి సబ్ కలెక్టర్ లు భారీ కేక్ ను కట్ చేశారు

ఈ సందర్భంగా సీనియర్ ఉద్యోగులను పదవి విరమణ పొందిన రెవెన్యూ ఉద్యోగులను మరియు ఉత్తమ సేవలు అందించిన రెవెన్యూ శాఖ వివిధ హోదాలలో పనిచేస్తున్నటువంటి సిబ్బందికి ప్రశంసా పత్రము శాలువా లతో జిల్లా కలెక్టర్ సన్మానించారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ డిఆర్ఓ మసూదన్ రావు రాయచోటి ఆర్డీవో శ్రీనివాసులు రాయచోటి తహసిల్దార్ నరసింహ కుమార్ కలెక్టరేట్ ఉద్యోగులు తహసిల్దార్లు రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కడ ఆధ్వర్యంలో “యోగాంధ్ర” కార్యక్రమం

**కుప్పంలో సుమారు 2 లక్షల మందితో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు**



కుప్పం జూన్20 మనం న్యూస్: కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా “యోగాంధ్ర” పేరుతో యోగా కార్యక్రమం 21 జూన్ 2025 నా నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం ప్రజలలో ఆరోగ్య స్ఫూర్తిని పెంపొందించడానికి, శారీరక మరియు మానసిక సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయబడుతోంది.కుప్పం పట్టణంలోని ఎన్‌టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ప్రధాన కార్యక్రమం నిర్వహించబడనుంది. ఇందులో సుమారు 5వేలు మందికి పైగా పాల్గొననున్నారు. ప్రత్యేకత ఏమిటంటే, ఈ యోగా కార్యక్రమం కుప్పం నియోజకవర్గంలోని దాదాపు వెయ్యి కేంద్రాల్లో జరుగనుంది. ఈ కేంద్రాల ద్వారా సుమారు 2 లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకతగా నిలబెట్టే అంశం ఏమిటంటే, కడ ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన మొబైల్ అప్లికేషన్ ద్వారా ప్రతి కేంద్రంలోని డేటాను రియల్ టైమ్ లో సేకరించి పర్యవేక్షిస్తున్నారు. వెయ్యి కేంద్రాల నుంచి సమాచారాన్ని సమర్థవంతంగా సమన్వయం చేయడం ద్వారా ఈ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించబడుతోందని కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు



## జేసీకి పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు

తిరుపతి కలెక్టరేట్, జూన్ 20 (మనం న్యూస్) తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్, తుడా వైస్ చైర్మన్ శుభం బన్సల్ పుట్టినరోజు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్. వెంకటేశ్వర్, జిల్లా రెవిన్యూ అధికారి నర్సింహులు, పలువురు అధికారులు పలువురు రాజకీయ నేతలు, మీడియా ప్రతినిధులు ప్రత్యక్షంగా, తదితరులు పరోక్షంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ మాట్లాడుతూ తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## రెవెన్యూ వెల్ఫేర్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి జూన్ 20 మనం న్యూస్: జూన్ 20న రెవెన్యూ డే సందర్భంగా రాయచోటిలోని ఎస్పీ ఆఫీసు పక్కన నూతనంగా నిర్మించిన రెవెన్యూ వెల్ఫేర్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ డే రోజున రెవెన్యూ వెల్ఫేర్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు ఐఓసీఎల్ మరియు అన్నమయ్య జిల్లా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ వెల్ఫేర్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ ను రాయచోటిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ పెట్రోల్ బంక్ ద్వారా పదిమందికి ఉపాధి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ డిఆర్ఓ మధుసూదనరావు మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ రాయచోటి తాసిల్దార్ నరసింహ కుమార్ ఐఓసీఎల్ ప్రతినిధులు జయంత్ కుమార్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి దేవతల రాజధాని అని ముఖ్యమంత్రి అంటున్నాడు.

# నాకైతే దేవుడు కానీ, దేవతలు కానీ కనపడలేదు.

**మాజీ ఎంపీ చింతా మోహన్**



కుప్పం జూన్20 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ సంబంధించి అమరావతి దేవతల రాజధాని అని ముఖ్యమంత్రి అంటున్నారు నాకైతే దేవుడు కానీ దేవతలు కానీ కనపడలేదని మాజీ ఎంపీ చింత మోహన్ అన్నారు అమరావతిలో అరటి చెట్లు, కర్ర తుమ్మ చెట్లు కనిపిస్తోందని శ్రీకాళహస్తిలో, కానిపాకంలో, తిరుపతి తిరుమల లో దేవుళ్ళు కనిపిస్తారు. అమరావతిలో ఏ దేవుడు కనిపిస్తాడో నాకైతే తెలియదు. 26 జిల్లాల ప్రజలు పన్నులు కడుతున్నారు. అది కాకుండా రాష్ట్ర ప్రభుత్వం 57 వేల కోట్ల రూపాయలు గవర్నమెంట్ గ్యారెంటీతో అప్పు తెస్తోంది. తెచ్చిన 57 వేల కోట్ల రూపాయలు డబ్బంతా ఒక్క గుంటూరు జిల్లాలోని ఖర్చు చేస్తున్నారని కృష్ణానది తీరంలో 50 అంతస్తుల భవనాలు కట్టడం ఎలా సాధ్యం మూరెడు గొయ్యి తీస్తే నీళ్లు వస్తాది. ముఖ్యమంత్రికి బంధుప్రీతి ఎక్కువ. మంత్రులు అమరావతి చుట్టూ బినామీ పేర్లతో 100, 200 ఎకరాలు భూములు కొన్నారు. ఆ భూములకు విలువ పెంచేందుకు అమరావతి కట్టాలని ముఖ్యమంత్రి అనుకుంటున్నారు ఆస్ట్రేలియాలో, మలేషియాలో ముఖ్య పట్టణాలు కట్టాలని అనుకుని ఫెయిల్ అయ్యారు. అమరావతిలో కూడా ఒక ముఖ్య పట్టణాన్ని చంద్రబాబు కట్టలేదు. అది సాధ్యపడదని నా అనుమానం. ముఖ్యమంత్రి చంద్రబాబు దారి తప్పడు.

జీరో కరప్షన్ ఈ మధ్యకాలంలో జీరో కరప్షన్ గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతున్నాడు. కానీ ఆయన సొంత నియోజకవర్గంలో కుప్పంలో, పోలీస్ స్టేషన్లో, తాసిల్దార్ ఆఫీస్ లో డబ్బు లేనిదే పనులు కావడం లేదని10 శాతం ఎమ్మెల్యేలు మినహా, మిగిలిన ఎమ్మెల్యేలు, మంత్రులు సంపాదనలో పడ్డారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఫెయిల్ అయ్యాడు. సూపర్ సిక్స్ అమలు కావడం లేదు. మాటల ముఖ్యమంత్రే కానీ, చేతల ముఖ్యమంత్రి కాదు. చంద్రబాబు నాయుడు హైదరాబాదులో ఒక ఇల్లు కట్టుకున్నాడు. అమరావతిలో మరో ఇల్లు కట్టుకున్నాడు. కుప్పంలో ఇంకో ఇల్లు కట్టుకున్నాడు. తిరుపతిలో పేదలకు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే, ఆ ఇండ్లకు పసుపు రంగు వేయిస్తున్నారు. అధికారులకు స్వేచ్ఛ లేదు. చిన్న అనుమతి ఇవ్వాలన్నా అమరావతి వైపు చూస్తున్నారు. రాజకీయ పార్టీలకు మైక్ పర్మిషన్ పోలీసులు ఇవ్వడం లేదు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం ధ్వంసం అయిందనిమోడీ, చంద్రబాబు ఇద్దరూ యోగ కనిపెట్టినట్లు, ఇంకెవరు యోగా చేయనట్లు, యోగాకు పెద్ద ఎత్తున పబ్లిసిటీ ఇస్తున్నారు.

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలు కూటమి ప్రభుత్వ పాలనలో ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనారిటీ, మహిళల పరిస్థితి చాలా దారుణంగా ఉందనిరెండు రోజుల క్రితం కుప్పంలో ఒక వెనుకబడిన మహిళను చెట్టుకు కట్టేసి కొట్టారు. చాలా దారుణం. అదే కుప్పం పట్టణంలో మరో ముస్లిం మహిళను కొట్టడం, తిట్టడం జరిగింది. ఈ రెండు సంఘటనలు చూసిన తర్వాత కుప్పంలో నిరుపేద మహిళల పరిస్థితి చాలా దారుణంగా ఉందనిఎవరు కొట్టారుఎందుకు కొట్టారు అనేది ముఖ్యం కాదు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో దారుణ సంఘటనలో మహిళలపై జరగడం దుర్మార్గం. 30 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా కుప్పం నియోజకవర్గానికి, చిత్తూరు జిల్లాకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు చేసింది ఏమిటిఓబీసీలకు పెద్దపీట వేశామని అంటారు. నలుగురికి పదవులు ఇస్తే బీసీలకు పెద్దపీట వేసినట్లా ఎంతమంది ఓబీసీలను కోటీశ్వరులను చేశారు ఒక్కరైనా ఉన్నారాఉంటే చెప్పండి. తన సొంత నియోజకవర్గం కుప్పంలో పేదరికం తగ్గించలేని వ్యక్తి, ఆంధ్రప్రదేశ్లో పేదరికాన్ని తీసేస్తానంటే ఎలా నమ్మాలికుప్పంలో ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారు ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలనిఎస్సీలను వర్గీకరణ చేశారు. సామాజిక న్యాయం గురించి అసెంబ్లీలో గొప్పగా ఉపన్యాసం ఇచ్చారు.తెనాలిలో ఎస్సీ యువకులను పోలీసులు దారుణంగా కొట్టారు. సామాజిక న్యాయం అంటే ఇదేనాఎస్సీ కార్పొరేషన్ ఎందుకు మొదలుపెట్టలేదనిఎస్టీల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. అరకులో కన్నీరు సంపద కోసం కోటీశ్వరులు కన్నేశారనిగిరిజనులను అక్కడి నుంచి తరిమేసేందుకు పురుషుల పురుషాంగాలను కోస్తున్నారనిమైనార్టీల వక్స్ బోర్డ్ బిల్లుకు పార్లమెంట్లో టిడిపి మద్దతు ఇచ్చిందని. ముస్లింల వ్యతిరేక చర్యకు పాల్పడిందని కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ, మహిళల వ్యతిరేక ప్రభుత్వం మాజీ ఎంపీ చింతా మోహన్ అన్నారు.

## నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను

# నిర్వీర్యం చేయడమే.. మా ఏకైక లక్ష్యం: ఎమ్మెల్యే డా. థామస్





(గంగాధర నెల్లూరు జూన్20,మనం న్యూస్):-గంగాధర నెల్లూరు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. థామస్ మాట్లాడుతూ.. జీడి నెల్లూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే మా ఏకైక లక్ష్యం అన్నారు. ఎన్నికలలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటికే 2 కంపెనీలను స్థాపించే పనిలో నిమగ్నమయ్యానన్నారు. బాబు వచ్చారు.. జాబు ఇచ్చారు అంటూ హర్షం వ్యక్తం చేస్తూ.. నిరుద్యోగులకు నియామక పత్రాన్ని అందజేశారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రయత్నంలో భాగంగా మెగా జాబ్ మేళా నిర్వహించామన్నారు. గత ప్రభుత్వంలో పనిచేసిన ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీ, డిప్యూటీ సీఎం లతోపాటు వారి ప్రాంతాలకే పరిమితమయ్యారని ఆరోపించారు. భారత దేశ ప్రధాని మోదీ కృషితో.. డర్టీ సిటీ అని పిలవబడిన మన భారతదేశాన్ని ప్రపంచంలో టాప్ త్రీ లో ఉంచారన్నారు. సీఎం చంద్రబాబు మంచి నాయకుడని, 2020 ని సక్సెస్ చేసి హైదరాబాదుని హైదరాబాద్గా రూపకల్పన చేసిన ఘనత, మినీ కాలిఫోర్నియా దేశం వలే అభివృద్ధి చేసిన నాయకుడు మా బాబు అంటూ.. కొనియాడారు. అమరావతి ప్రపంచంలో వన్ ఆఫ్ ద బెస్ట్ సిటీగా రూపుదిద్దుకుంటుందని, పిల్లలకు మంచి భవిష్యత్తును అందించే బాధ్యత బాబు, లోకేష్ తీసుకున్నారని సూచించారు. ప్రజలకు సేవలు అందించడానికి విద్యావంతులు రాజకీయానికి రావాలని పిలుపునిచ్చారు. ఉన్నత విద్యావేత్తలు రాకుంటే.. అణిచివేతకు గురవుతామని గుర్తు చేశారు.

అందరి కళ్ళల్లో ఆనందం చూడాలని.. ఉన్నత స్థాయి వైద్య వృత్తి నుండి రాజకీయానికి వచ్చానంటూ.. ఇప్పటికే ప్రముఖ పాలీహౌస్ భారత్ బయోటెక్ లాంటి ఉన్నతమైన కంపెనీలను జీడీ నెల్లూరు నియోజకవర్గానికి తేవడానికి చర్యలు తీసుకున్నట్లు.. ఆయన హామీ ఇచ్చారు. దీని ద్వారా ఒక సంవత్సరంలో దాదాపు 200 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చని జీడి నెల్లూరు ఎమ్మెల్యే డా. థామస్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి గుణశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి దోనప్ప తో పాటు జీడి నెల్లూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు 600 మందికి పైగా మెగా జాబ్ మేళా ఇంటర్వ్యూ లో పాల్గొని తమ అర్హత పత్రాలను సమర్పించి హాజరయ్యారు. వీరికి ఎమ్మెల్యే థామస్ బెస్ట్ ఆఫ్ లక్ చెబుతూ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జీడి నెల్లూరు ఇన్చార్జ్ డా. యుగంధర్ పొన్న, బీజేపీ జీడి నెల్లూరు సీనియర్ నాయకులు రాజేంద్రన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలుఅందించాలి

## తహసిల్దార్ కే వెంకటరమణ.

### ఆర్సీపురంలో పండుగలా రెవిన్యూ డే వేడుకలు






రామచంద్రపురం: రెవెన్యూ అధికారులు, సిబ్బంది ప్రజలతో సత్ప్రవర్తనగా మెలిగి మెరుగైన సేవలందించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని తహసిల్దార్ కే వెంకటరమణ అన్నారు. శుక్రవారం రెవెన్యూ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం నందు రెవెన్యూ సిబ్బంది పండుగ వాతావరణం లో రెవెన్యూ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్రపురం మండలంలో తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి 475 రైతుల వ్యక్తిగత భూ సమస్యలను పరిష్కరించి రైతులకు భూహక్కు పత్రాలను ( పట్టాదార్ పాస్ బుక్ ) అందజేశామన్నారు. అలాగే 175 ప్రజా సమస్యలను రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి పరిశీలన చేసి సున్నితంగా పరిష్కరించమని తెలిపారు. చెరువు కాడ ఇండ్లకు రహదారి ఏర్పాటు, కే కే వి పురం లో ప్రజల నివాస స్థలాలకు ఇంటి పట్టాలు, గంగిరెడ్డిపల్లి హరిజనవాడ గ్రామస్తులకు 40 సంవత్సరాల భూ సమస్యను పరిష్కరించామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ అధికారులు కీలక పాత్ర పోషించి, ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రజా సమస్యలపై కార్యాలయానికి వచ్చే ప్రజలతో అధికారులు కూర్చోబెట్టి సమస్యను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ శాఖలలో ఆయా శాఖలకు సంబంధించిన సబ్జెక్టులు మాత్రమే ఉంటాయి, రెవెన్యూ శాఖలో 108 సబ్జెక్టులు ఉంటాయి వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని, నిస్వార్థంతో, నిజాయితీగా పని చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులను 95% పరిష్కరించామని తెలిపారు. రెటటవెన్యూ డి సందర్భంగా ప్రజలకు వివిధ రకాల ధ్రువపత్రాలను మంజూరు చేసి పంపిణీ చేశార. అనంతరం మండలంలో రెవెన్యూ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన గ్రామ రెవెన్యూ అధికారులు నారాయణ స్వామిపిళ్ళై, భక్తవత్సలంపిళ్ళై దుశ్శాలువలు, గజ పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. రెవెన్యూ డే సందర్భంగా భారీ కేక్ కట్ చేసి రెవెన్యూ సిబ్బంది సంబరాలు చేసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని రెవెన్యూ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిటి అమృత, ఆర్ ఐ లక్ష్మీనారాయణ, వీఆర్వోలు రాజశేఖర్, శ్రీను, నరసింహులు, బాబు, గుణ భూషణ్ నాయుడు, వెంకటరమణ, ఝాన్సీ రాణి, మల్లికార్జున్ రెడ్డి, ప్రదీప్ నాయుడు, కంప్యూటర్ ఆపరేటర్ రమాదేవి, వీఆర్ఏలు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీసిటీకి మెరుగైన విద్యుత్ సరఫరా

### ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు






తిరుపతి, జూన్ 20 : సత్యవేడు సెజ్ పరిధిలోని శ్రీసిటీకి మెరుగైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు తెలిపారు. శ్రీసిటీలోని విద్యుత్ విభాగపు అధికారులతో ఎపీఎస్పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలను అనుగుణంగా పరిశ్రమలకు 24 గంటలూ విద్యుత్ సరఫరాను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు. శ్రీసిటీలో నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం బ్రేకర్స్ నిర్వహణా పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. విద్యుత్ అంతరాయాలను నిరోధించేందుకు వీలుగా కొత్త రిలేస్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇక పరిశ్రమ పరిధిలో అంతర్గత విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకున్నట్లయితే అంతరాయాలను పూర్తి స్థాయిలో నిరోధించేందుకు అవకాశం వుంటుందన్నారు. అంతర్గత విద్యుత్ సమస్యల అంశాన్ని ఎపిఎస్పిడిసిఎల్ అధికారుల దృష్టికి కూడా తీసుకురావడం ద్వారా సమస్యలను మరింత వేగవంతంగా పరిష్కరించేందుకు అవకాశం వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్) కె. గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్ డిఎస్ వరకుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. సురేంద్ర నాయుడు, డివిజనల్ ఇంజనీర్లు ఎన్. దేవాశీర్వాదం, పి. రవికుమార్, ఎపిట్రాన్స్కో డైరెక్టర్ జెవి రావు, చీఫ్ ఇంజనీర్ డివి కిషోర్ కుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ కరుణాకర్, శ్రీసిటీ జనరల్ మేనేజర్ డి. నరసింహరెడ్డి. శ్రీసిటీ విద్యుత్ విభాగపు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్య యోగా సాధనతో వ్యక్తిత్వ వికాసం సాధ్యమంటూ విద్యార్థులకుపిలుపునిచ్చిన




**బీసీఎస్ విద్యాసంస్థల చైర్మన్ బి సి నాగరాజు**

కుప్పం జూన్ 20 మనం న్యూస్: కుప్పం డిగ్రీ యోగా కార్యక్రమాన్ని 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోబిసిఎస్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్ మాట్లాడుతూప్రస్తుత పోటీ ప్రపంచంలో మానసిక, శారీరక ఒత్తిడి ఎక్కువగావుంది దీనిని అధిగమించడానికి యోగా సాధన ఉత్తమమైనమార్గమని దీనిని ప్రతి ఒక్కరు ఆచారించాలని విద్యార్థులకుపిలుపునిచ్చారు. వైస్ చైర్మన్ సాగర్ రాజ్ మాట్లాడుతూ నిత్య యోగ సాధన ద్వారా వ్యక్తిత్వ వికాసాన్ని పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు కళాశాల ప్రిన్సిపల్ డి. సుధారాణి మరియు అధ్యాపక బృందం యోగా ఆసనాలు, ప్రాణాయమం చేశారు.

## తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బి. ఆర్. గిరీష్ యాదవ్



తిరుపతి కలెక్టరేట్, జూన్ 20 (మనం న్యూస్) బుచ్చినాయుడు కండ్రిగ మాజీ ఎంపీపీ, ఎక్స్ స్టేట్ బీసీ సెక్రెటరీ బట్ట రమేష్ యాదవ్ తనయుడు బి.ఆర్. గిరీష్ యాదవ్ తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్, తుడ వైస్ చైర్మన్ శుభంబన్సల్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గిరీష్ యాదవ్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ శుభమ్ బన్సల్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపమని బిఎన్ కండ్రిగ మండలంలో పలు అభివృద్ధి పనులు, సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఆయన పరిశీలిస్తామని తెలిపారని అన్నారు.

## తిరుమలలో వేద పారాయణ నిలిపివేతకు కూటమి సర్కార్ కుట్ర: భూమన కరుణాకర్ రెడ్డి




తిరుపతిటౌన్,జూన్ 20,మనం న్యూస్: తిరుమలలో వేద పారాయణ నిలిపివేతకు కూటమి సర్కార్ కుట్ర చేస్తోందంటూ మండిపడ్డారు టీటీడీ మాజీ చైర్మెన్ భూమన కరుణాకర్ రెడ్డి. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూతిరుమల దేవ దేవుని సన్నిధిలో అపచారం జరపడానికి ఒక అధికారి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఒక అధికారి వేదం ఎవరికి అర్థం అవుతుంది అంటూ అవహేళన గా మాట్లాడి తరతరాలుగా శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉన్న వేద పారాయణాన్ని అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు భూమన.వేదాలకు బదులు వేంకటేశ్వర స్వామివారి పేరు చెబితే చాలు కదా అంటూ సంప్రదాయాలకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. వేదం పఠిస్తూ, పాటిస్తూ వేద పారాయణ దారులు పై వేదం వద్దు అని చెప్పడం దారుణమని అన్నారు. వేదం ఎవరికి అర్థం కాదు వెంకటేశ్వర అంటే చాలు అని చెప్పడం.. సనాతన సంప్రదాయానికి,ధర్మానికి తూట్లు పొడవటమేనని అన్నారు భూమన. వేదాలను తర తరాలుగా చెక్కు చెదరకుండ కాపాడుకుంటూ వస్తున్నామని అన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ దినోత్సవం



రామసముద్రమ్ జూన్ 20 మనం న్యూస్: రామసముద్రం తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవిన్యూ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా తహశీల్దార్ మొహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో వి ఏ ఓ లు,వి ఆర్ వో లు కీలకమని ,రైతుల భూములను సంబంధించి కీలక సమాచారం పూర్తిగా విరివద్దె ఉంటుందని, నిష్పక్షపాతంగా భూ సమస్యలు పరిష్కరించడానికి తోడ్పాటు అందించాలని,తద్వారా రైతులకు సకాలంలో న్యాయం జరుగుతుందన్నారు.రెవిన్యూ వ్యవస్థలో మొదట 1984 లో గ్రామ పాలనా వ్యవస్థ ఏర్పాటు కాగా అది 2007 నాటికి వివర్వో క్యాడర్ గా రూపాంతరం చెందిందని,ఈ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత రెవిన్యూ సిబ్బంది అందరిపై న ఉందనీ తెలిపారు.సియర్ అసిస్టంట్ రెడ్డెప్ప మాట్లాడుతూ వి ఆర్ వో లు గ్రామస్థులతో మమేకమైననాడే రెవిన్యూ సమస్యలు పరిష్కరించడానికి వీలు కలుగుతుందని పేర్కొన్నారు.ఈసందర్భంగా ఈ మధ్యనే పదవీవిరమ ణ పొందిన ఆర్ ఐ రమణను రెవిన్యూ సిబ్బంది సన్మానించారు.

## ధరల పతనంతో రైతులు విల.. విల..



సోమల జూన్20 మనం న్యూస్: చేతికి అంది వచ్చిన పంటలకు ధరలు పతనం కావడంతో సోమల మండల రైతులు గగ్గోలు పెడుతున్నారు. వివరాల్లోకి వెళితే సోమల మండలం వాణిజ్య పంటలు సాగు చేయడానికి ప్రసిద్ధి. ఇక్కడ రైతులు పండించే పంటలకు దేశ స్థాయి లో మంచి గిరాకీ ఉంది. ప్రధాన పంటలైన మామిడి టమాటో బొప్పాయి వంకాయలను వేల ఎకరాలలో సాగు చేశారు. ఆశించిన మేర కంటే పంటల సాగులలో అధికంగా దిగుబడి సాధించారు. అయితే మార్కెట్‌కు తరలించే సమయంలో బొప్పాయి కిలో ఆరు రూపాయలకు మించి అమ్మడం లేదు. అలాగే తోతాపురి కొనుగోలుదారులు లేక తోటలోనే వదిలేస్తున్నారు. టమోటో కాయలు 15 కేజీలు 100కు మించి అమ్మడం లేదు. వంకాయలు కిలో ఐదు రూపాయలే పలుకుతూ ఉన్నాయి. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులకు నేడు పంట అమ్ముకోలేని పరిస్థితి ఎదురైనది. కనీసం పక్వానికి వచ్చిన పంట మార్కెట్‌కు తీసుకువస్తామంటే కొనుగోలుదారుల నుంచి వద్దు అనే సమాధానం వస్తోంది. దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది.

## విశేషాలంకరణలో పుంగనూరు మారెమ్మ



పుంగనూరు జూన్ 20 మనం న్యూస్: పుంగనూరు పట్టణంలోని అమ్మలను కన్నా అమ్మ మారెమ్మ తల్లి విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు శుక్రవారం మహిళలు పిండి దీపాలతో మారెమ్మను ఆరాధించారు చుట్టుపక్కల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం ప్రాంగణం మారెమ్మ నామస్మరణలతో మార్మోగింది పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## గొడవకు కారణమైన మరో ఇద్దరు అరెస్ట్



రామసముద్రం, జూన్ 20 మనం న్యూస్: శ్రీ రాముల పల్లి నందు గత వారం జరిగిన గొడవ కేసు నందు ఇద్దరు ముద్దాయి లు కొలగిరి వెంకటప్ప, 62 సం., మరియు వెంకట రమణ (అలియాస్) చిన్నప్పయ్య, 57 సం., లను అరెస్ట్ చేయడం జరిగింది అని రామసముద్రం ఎస్సై రమేష్ బాబు తెలియచేసారు. అలాగే మిగిలిన ముద్దాయి ల కోసం గాలింపు కొనసాగుతున్నది అయన అన్నారు. చట్టం నుండి ముద్దాయిలు తప్పించు కోలేరని ఈ సందర్భగా తెలియచేసారు.

## లింగాల హైస్కూలు నుండి బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు




బదిలీ అనేది ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి సాధారణమేనని, కానీ తాను పనిచేసిన కొద్దికాలంలోనే ఆపాఠశాల విద్యార్థుల, తోటిఉపాధ్యాయుల అందరి మన్ననలు చూరగొనడం గొప్పవిషయమని, లింగాల జిల్లా పరిషత్ హైస్కూల్లో గత కొన్ని సంవత్సరాలుగా విద్యాబోధనలో విశేష సేవల%శీ%దించిన రమేష్ రెడ్డి, జయలలిత, కృష్ణమోహన్, రఘునాథరెడ్డి తదితర ఉపాధ్యాయులు పాఠశాల సమగ్రాభివృద్ధికి సంపూర్ణసహాయ సహకారాలు అందించారని, వారి సేవలను ఎప్పటికీ మరువలేమని లింగాల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సాతుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీలలో ఇతర పాఠశాలలకు ట్రాన్స్ఫర్ అయిన నలుగురు లింగాల హైస్కూలు ఉపాధ్యాయులకు పాఠశాల ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యార్థులు, సహఉపాధ్యాయులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించి సన్మానించారు. ఈసందర్భంగా పాఠశాలలో అత్యంత ప్రతిభావంతులైన శశిధర్, యశ్వంత్ రెడ్డి అనే విద్యార్థులకు వ్యాయామోపాధ్యాయులు రమేష్ రెడ్డి, టీచర్ జయలలిత దంపతులు ఐదువేల రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతి అందించారు. అనంతరం విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ప్రసాద్, ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు




తిరుపతి: ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను రవినాయుడు టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో తిరుపతిలోని రుయా ఆసుపత్రి వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వద్ద టీమ్ రవినాయుడు సభ్యులందరూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం రుయా ఆసుపత్రి ఎదుట రోగులకు, అన్నార్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, తెలుగుయువత నాయకులు తోట వాసుదేవ, రంజిత్ నాయుడు, సునీల్ కుమార్ రెడ్డి, సుబ్బు యాదవ్, దిలీప్ రాయల్, బాబీ రాయల్, శరత్, రూపేష్, ధోనీ రెడ్డి, లోకేష్ రాయల్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీల సమావేశం



చౌడేపల్లి జూన్ 20 మనం న్యూస్: చౌడేపల్లి మండల గ్రామ కమిటీ అధ్యక్ష కార్యవర్గ సమావేశం బోయకొండ వద్ద జరిగింది పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి వర్యులు చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) అధ్యక్షతన చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ నందు గ్రామ కమిటి అధ్యక్ష కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందికార్యక్రమానికీ ముఖ్య అతిధులుగా నియోజకవర్గ పరిశీలకులు దేవి రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు అనంతరము కొత్తగా ఎన్నుకోబడిన గ్రామా కమిటీ అధ్యక్షులను కమిటీ సభ్యులను సత్కరించి వారికి దిశ నిర్దేశం చేసి పార్టీ బలోపేతానికి క్రుషి చేసేవిధంగా సలాహాలు సూచనలు తెలియజేసారు కార్యక్రమములో మండల నాయకులు కార్యకర్తలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలంకు నివాళులు అర్పించిన బొజ్జల.



శ్రీకాళహస్తి, జూన్ 20,మనం న్యూస్. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తండ్రి, మాజీ శాసన సభ్యులు పల్లా సింహాచలం ఇటీవల మృతి చెందారు. శుక్రవారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాస్ ని పరామర్శించి సింహాచల చిత్ర పటానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి నివాళి అర్పించారు.

# పింక్ బస్సుల సేవలను సద్వినియోగం చేసుకోండి

**వైద్యాధికారి డాక్టర్ సి.లావణ్య**

**స్విమ్స్ ఆధ్వర్యంలో ఉప్పరపల్లి, చెలికంపాడు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్**








పింక్ బస్సుల్లో నోరు, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ లక్షణాలను గుర్తించేందుకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని జికె.పల్లి పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సి.లావణ్య కోరారు. టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో శుక్రవారం జికె పల్లి పిహెచ్ సి పరిధిలోని ఉప్పరపల్లి, చెలికంపాడు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

పింక్ బస్సుల క్యాంపులు జరిగే ప్రదేశాలు...

స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, సర్పంచ్ వెంకటరత్నమ్మ, కార్యదర్శులు రూప్ కుమార్, రాజేశ్వరి, స్థానిక నాయకులు రమేష్ నాయుడు, సుబ్బరాయలు, మురళి, సూపర్వైజర్ కస్తూరి బాయి, పిహెచ్ ఎన్ సుబ్బలక్ష్మి, సిహెచ్ వోలు నాగజ్యోతి, ఆర్.మేఘన, ఎం.పూర్ణిమ, ఏఎన్ఎంలు బి.వెంకటరమణమ్మ, ఎస్.సుభాషిణి, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా వారోత్సవాలలో భాగంగా స్విమ్స్ లో యోగా పై సెమినార్






శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్సిటీ మరియు సిద్ధ క్లినికల్ రీసెర్చ్ యూనిట్ తిరుపతి వారి సంయుక్త ఆధ్వర్యంలో 20.06.2024వ తేదీ శుక్రవారం మ? 2 గం? లకు శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాపై సెమినార్ నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ రామ్ గారు తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ గారు, కార్డియాలజీ సీనియర్ ప్రొఫెసర్ డా? వనజాక్షమ్మ, ఫిజియాలజి ప్రొఫెసర్ డా? శర్వాణి, నెఫ్రాలజీ సీనియర్ ప్రొఫెసర్ డా. శివ కుమార్, ఫిజియోథెరఫీ ప్రిన్సిపాల్ డా? మాధవి, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాఎం సుధారాణి, సిద్ధ క్లినికల్ రీసెర్చ్ యూనిట్ ఇన్చార్జ్, తిరుపతి డా? సామ్రాజ్, డిప్యూటీ రిజిస్టర్ ఎర్రమరెడ్డి డిపార్ట్మెంట్ ఆఫ్ సంఖ్యాయోగ నేషనల్ సంస్కృత యూనివర్శిటి అసోసియేట్ ప్రొ? డా? డి. జ్యోతి, కౌన్సిలింగ్ సైకాలజిస్టు ఐఐటి, తిరుపతి మరియు సి.ఇ.ఓ. మనోభవ సైకాలజీ ఇన్స్టిట్యూట్ నీరజ గార్లు సంయుక్తంగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి. కుమార్ గారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ యోగా సాధన మన దైనందిన జీవితంలో అలవర్చుకోవడం ద్వారా శారీరక, మానసిక ఒత్తిడిని జయించి ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. యోగా ఆరోగ్యానికి దివ్యౌషదమని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు యోగాసనాలు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ మరియు కార్డియాలజీ సీనియర్ ప్రొఫెసర్ డాఎ వనజాక్షమ్మ గారు మాట్లాడుతూ... %ష్ప్రవతీఘజూబ్అష ఎశీష్ఘ టశీతీ్ష్ప్రవ మీఘఖ్ఘష్రవవవత్ శీట చీశీఅ జశీఎఎబఅఅఘెఎశ్రీవ ఐఅంఘంవం% యోగాలో ముఖ్యమైన ఆసనము సూర్యనమస్కారమని, ఈ ఆసనం ద్వారా 12 రకాల ఆసనాల కలయికగా వుంటుందని, దీనిని చేయడం వల్ల చాలా వరకు మనసుకు, శరీరంకు ప్రశాంతతా వుంటుందని తెలిపారు.

ఫిజియాలజీ ప్రొఫెసర్ డా. శర్వాణి సైకాలజీ ఆఫ్ యోగా అనే అంశంపై మాట్లాడుతూ... యోగ యొక్క శారీరక ప్రభావాలను తగ్గించుకోవచ్చునని, వివిధ యోగాసనాలు మరియు ప్రాణయామం ద్వారా కణజాలం, నాడీ, శ్వాసకోశ మరియు హృదయనాళ వ్యవస్థలతో సహా శరీర వ్యవస్థలను సానుకూలంగా ప్రభావితంచేస్తాయని తెలియజేశారు.

సిద్ధ క్లినికల్ రీసెర్చ్ ఇన్చార్జ్ తిరుపతి యూనిట్ డా సామ్రాజ్ గారు మాట్లాడుతూ.. యోగను మించిన ఔషధం లేదని, ప్రతి రోజు యోగ చేయడం ద్వారా శారీరక, మానసిక పార్శ్వాల్లోనూ సంపూర్ణ ఆరోగ్యంగా వుంటారని అందువల్ల యోగాను సూర్యకిరణాల పడే ప్రాంతంలో చేయడం వల్ల ఉపయోగం వుంటుందని తెలియజేశారు.

అసోసియేట్ ప్రొ. డా? డి. జ్యోతి గారు మాట్లాడుతూ.. యోగాను నివారణ ఔషధంగా ఉపయోగించవచ్చునని, యోగ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని, అదేవిధంగా యోగా ప్రతిరోజు చేయడం ద్వారా వ్యాధులను నివారించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలియజేశారు.

కౌన్సిలింగ్ సైకాలజిస్టు ఐఐటీ, తిరుపతి మరియు సి.ఇ.ఓ. మనోభవ సైకాలజీ ఇన్స్టిట్యూట్ డా? నీరజ గారు మాట్లాడుతూ... ఒత్తిడి నివారించడానికి యోగా ఒక గొప్ప మార్గమని, యోగా శ్వాస వ్యాయమాలు, భంగిమలు మరియు ధ్యానం కలయికతో ఒత్తిడిని తగ్గించడానికి విశ్రాంతిని ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ నాగరాజు, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల, ఫిజియోథెరపి, నర్సింగ్, అల్లైడ్ హెల్త్ సైన్సెస్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పొరుగు రాష్ట్రాల కంటే మెరుగైన మద్దతు ధర కూటమి ప్రభుత్వమే అందిస్తుంది..

**రైతులను ఐదేళ్లు పట్టించుకోని వైకాపా..**

**ఇప్పుడు డ్రామాలు**


**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



(చిత్తూరు,జూన్ 20 మనం న్యూస్:)దేశంలో, పొరుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా మామిడి రైతులకు మెరుగైన గిట్టుబాటు ధరను కూటమి ప్రభుత్వం మాత్రమే అందిస్తోందని, పక్కన తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో మన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రాయితీ ధర రూ.4 కంటే తక్కువ ధరకే తోతాపురిని ఫ్యాక్టరీలు కొంటున్నాయనే విషయాన్ని వైకాపా నాయకులకు గుర్తుపెట్టుకోవాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ స్పష్టం చేశారు. తాను అవగాహన లేకుండా మాట్లాడుతున్నని వైకాపా నాయకుడు విజయానంద రెడ్డి చేసిన ఆరోపణలు తిప్పికొట్టారు. మామిడి రైతులను గడిచిన ఐదేళ్లు పట్టించుకోని వైకాపా ప్రభుత్వం, వైకాపా నాయకులు ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. ఒకవైపు ఫ్యాక్టరీల్లో నిల్వలు పేరకపోవడం, మరోవైపు దిగుబడి పెరగడంతో డిమాండ్ తగ్గి రైతులు ఇబ్బంది పడుతుంటే.. కూటమి ప్రభుత్వం, అధికార యంత్రాంగం రైతులకు న్యాయం చేయడానికి తీవ్రంగా కృషి చేస్తుందని, నిత్యం ఫ్యాక్టరీ వాళ్ళతో సమన్వయం చేసుకొని రైతులకు కనీసం మద్దతు ధర దక్కేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గత వైసీపీ పాలనలో పరిశ్రమలు సిండికేట్ గా మారి రైతులకు గిట్టుబాటు ధర దక్కకుండా చేసిన విషయం రైతులకు గుర్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని, రైతుల చివరి మామిడికాయ కొనేంతవరకు కూటమి ప్రభుత్వం, యంత్రాంగం శ్రమిస్తుందన్నారు.

### పవన్ కల్యాణ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి

# ఏడాది పూర్తి అయిన సందర్భంగా శ్రీకాళహస్తిలో సంబరాలు.




శ్రీకాళహస్తి, జూన్ 20,మనం న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు ఉప ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి లోని జిల్లా కార్యాలయంలో జనసేన కార్యకర్తలు, మహిళల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కొట్టె సాయి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ చెయ్యని విధంగా 9.6 కోట్ల రూపాయల కష్టార్జితాన్ని ప్రజల కోసం ఇచ్చిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. తాను ఎంచుకున్న పంచాయతీ రాజ్ శాఖకు న్యాయం చేస్తూ కేంద్రం నుండీ వచ్చే నిధులు నేరుగా పంచాయితీలకు అందించి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్నారు అన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులు పక్కదారి పట్టించే పరిస్థితి ప్రజలందరూ గమనించారని, కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఏ పార్టీ సర్పంచ్ లు ఉన్నా ప్రతి పంచాయతీకి సమానంగా నిధులు కేటాయించి గ్రామాభివృద్ధికి దోహదం చేస్తూనే సర్పంచ్, ఎంపీటీసి లను తలెత్తుకునేలా చేసిన ఘనత పవన్ కళ్యాణ్ ది అన్నారు. కార్యక్రమంలో గరికపాటి చంద్రశేఖర్, ఇర్ల చిరంజీవి,ఢిల్లీ బాబు, బద్రి, పగడాల ప్రతాప్, అరిగెల వేణు, వీర మహిళ కవిత, పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ, లక్ష్మణ్, ప్రదీప్ కుమార్, మహేష్, ముని చంద్ర, ముని కుమార్, రమేష్ బాబు, వెంకటేష్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారానికి వీఆర్వోలే కీలకం

**విధులు సక్రమంగా నిర్వహించండి**

**అర్బన్ ఎమ్మార్వో సురేష్ బాబు**




తిరుపతి, జూన్ 20: భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి వీఆర్వో లే కీలకమని, ఏ సమస్య ఎదురైనా తక్షణం స్పందించాలని తిరుపతి అర్బన్ మండల ఎంఆర్ఓ సురేష్ బాబు వీఆర్వోలకు సూచించారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన రెవెన్యూ డే సెలబ్రేషన్స్ సందర్భంగా ఆయన వీఆర్వోలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం దిన దినాభివృద్ధి చెందుతున్న తరుణంలో మెయిల్స్ వాట్సాప్ మెసేజెస్ నిరంతరం పరిశీలిస్తూ తక్షణం స్పందించాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ సురేష్ బాబు తో పాటు డిప్యూటీ తహసిల్దార్ కిరణ్ కుమార్, సీనియర్ రెవిన్యూ అధికారి రామచంద్ర, సర్వేయర్ రమేష్, తిరుపతి అర్బన్ మండల విఆర్వోలు పాల్గొన్నారు. అర్బన్ ఎమ్మార్వో గా సురేష్ బాబు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా సత్కరించారు.

# యోగ తోనే ఆరోగ్య భోగం: క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్

**యోగాసనాలు ఆరోగ్య సంరక్షణలకు శాసనాలు**

**ఎంపీడీఓ గిడ్డయ్య**



చిన్నగొట్టిగల్లు జూన్ 20మనం న్యూస్యోగ తోనే ప్రతి ఒక్కరికి ఆరోగ్య భోగం అని క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ అన్నారు. శుక్రవారం క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ ఆరోగ్యాంధ్ర కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న యోగ డే ను ప్రతి ఒక్కరూ దిగ్విజయం చేయాలన్నారు.ఎంపీడీఓ గిడ్డయ్య మాట్లాడుతూ యోగాసనాలు ఆరోగ్య సంరక్షణలకు శాసనాలు వంటివని అన్నారు. ఎంపీడీఓ గిడ్డయ్య ఆధ్వర్యంలో అధికారులు యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గిడ్డయ్య మాట్లాడుతూ యోగా వ్యక్తి శారీరక, మానసిక ఆరోగ్యాలను మెరుగుపరచడానికి సహాయపడుతుందన్నారు. యోగ చేయడం వల్ల మానసిక బలం, సమతుల్యత, మరియు శ్వాస నియంత్రణను పెంచుతుందన్నారు యోగా తో మానసిక ఒత్తిడిని తగ్గించవచ్చునని , నిద్ర మెరుగుపడవచ్చునని మరియు రోగనిరోధక శక్తిని పెంచవచ్చునన్నారు రక్తపోటు మరియు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయని,కండరాల బలం పెరుగు తుందని శరీర బరువు తగ్గడానికి సహాయపడుతుందని శారీరక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్నారు.వీటితో పాటు ఒత్తిడి మరియు ఆందోళన తగ్గుదల,శ్రేయస్సు మరియు ప్రశాంతత పెరుగుదల,ధ్యానం మరియు ఏకాగ్రత మెరుగుపడతాయన్నారు. ప్రాచీన భారతదేశంలో ఉద్భవించిన యోగా అనేది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని కలిగి ఉన్న సంపూర్ణ క్రమశిక్షణ అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఓ సతీష్ కుమార్, ఈ ఓ పి ఆర్ డి సోమశేఖర్ రెడ్డి,డీటీ వాసుదేవ కుమార్,ఆర్ ఐ జానకి రామ్,జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నాగ రాణి, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సుహాసిని,సెక్రటరీ వెంకటేశ్వర రెడ్డి,గిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదిన వేడుకలు



కలికిరి జూన్ 20 మనం న్యూస్ :స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో కలికిరి మండలం బీ.జే.పీ అధ్యక్షులు కె. కుమార్ రెడ్డి (బాబు రెడ్డి) గారి ఆధ్వర్యం లో శుక్రవారం భారత దేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. రాష్ట్రపతి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పులి రెడ్డి నరేంద్ర కుమార్ రెడ్డి ,వ్యక్తి గత కార్యదర్శి ఎం. క్రిష్ణప్ప , నారద రెడ్డి, జిల్లా %రూ% సెల్ అధ్యక్షులు మూడే పల్లి పిల్లా స్వామి నాయక్ , ఆలకుంట గణేష్ మదనపల్లి బీజేపీ అధ్యక్షులు వెంకటరమణ రెడ్డి, వాల్మీకిపురం బీజేపీ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, కలికిరి మండల బీజేపీ ఉపాధ్యక్షులు రవీంద్ర రెడ్డి, సైఫుల్ల ,సుధాకర్ గౌడ్, నాగభూషణం ,కలికిరి మండలం బీజేపీ జనరల్ సెక్రటరీ బి.మురళీకృష్ణ , శ్రీనివాసులు గారు,వాల్మీకిపురం బీజేపీ జనరల్ సెక్రటరీ విష్ణు చైతన్య, ఎం. రాజా రెడ్డి ,యూత్ లీడర్ వరద రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతూ పోలీసు జాగిలం 'జాకీ' మృతి.

జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, అధికార లాంఛనాలతో పోలీసు జాగిలం 'జాకీ' కి అంత్యక్రియలు.





రాయచోటి జూన్ 20 మనం న్యూస్: పోలీసు జాగిలం "జాకీ" 9 సంవత్సరాల పాటు "ఎర్రచందనం డాగ్" గా విశేష సేవలందించింది అనారోగ్యానికి గురికావడం వల్ల ఆసుపత్రికి తరలించగా అధిక జ్వరం మరియా కామెర్లు ఉన్నట్లుగా డాక్టర్లు నిర్ధారించారు చికిత్స పొందుతూ నిన్నటి దినం "జాకీ" తుదిశ్వాస విడిచిం జిల్లా ఎస్పీ. శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐ.పి.ఎస్. "జాకీ" మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించారు. వారి ఆదేశాల మేరకు మరణించిన "జాకీ" భౌతికకాయానికి రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎం.పెద్దయ్య కలకడ ఇంచార్జి సీఐ. శ్రీ.ప్రసాద్ బాబు ఆర్ ఎస్ఐ శ్రీ.హాజరతయ్య కలకడ పోలీసులు ఏఆర్ పోలీసు సిబ్బంది పలువురు స్తానిక ప్రజలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం అధికార లాంఛనాలతో కలకడ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందిపోలీస్ జాగిలం " జాకీ " బెల్జియం మెలనాయిస్ జాతికి చెందినది ఇది 13.1.2016 వ తేదీన జన్మించింది హైదరాబాదులోని మొయినాబాద్ లో ఐ.ఐ.టి.ఎ ఐ.ఎస్.డబ్ల్యూ శిక్షణ సెంటర్ నందు డాగ్ హ్యాండ్లర్ ఏ.ఆర్.పి.సి-2317, జి. జైపాల్ 20.6.2016 వ తేదిన జాకీ ని ఎర్రచందనం పసిగట్టేందుకు శిక్షణ కొరకు అప్పగించడం జరిగిందిపోలీసు జాగిలాల శిక్షణలో బంగారు పతకం అందుకుంది ఈ జాగిలం ఎర్ర చందనం గుర్తించడంలో నేర్పరి అనుమానం వచ్చిన చెక్ పోస్ట్ లలో తనిఖీలు నిర్వహించేది. అదే విధంగా పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించే గణతంత్ర స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని తన విన్యాసాలతో చూపరులను ఆకట్టుకునేది అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఉన్నతాధికారుల మన్ననలు పొందింది 9 సంవత్సరాల పాటు జాకీ తనదైన నైపుణ్యాన్ని చాతుర్యాన్ని ప్రదర్శించింది. జాకీ చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ జిల్లా పోలీసులు నివాళులర్పించారు.

# సమగ్రాభివృద్ధి కొరకు సిపిఐ సంతకాల సేకరణ మూతపడ్డ పరిశ్రమలు పునరుద్ధించాలి

**ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుచేసి ప్రభుత్వమే నడిపించాలి**

**ప్రత్యేక నిధులుగా 10 వేల కోట్లు విడుదల చేయాలి**




రాజంపేట జూన్ 20 మనం న్యూస్: అన్నమయ్య జిల్లా విడిపోయి మూడు సంవత్సరాల అయిపోయినప్పటికీ ఇంతవరకు జిల్లాలో చిన తరహా పరిశ్రమ ఏదీ లేదని అలాగే రాజంపేట నియోజకవర్గం సమగ్రాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ గా 10 వేల కోట్లు కేటాయించి ఈ జిల్లా అభివృద్ధి చేయాలని శుక్రవారం ఉదయం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో లక్ష సంతకాల సేకరణ లో భాగంగా పాత బస్టాండ్ సర్కిల్లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సంతకాల సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడి మూడు సంవత్సరాల అవుతున్న ఇంతవరకు అభివృద్ధి అనే మాటకు చాలా దూరంలో జిల్లా ఉన్నదని జిల్లాతో పాటు రాజంపేట నియోజకవర్గం అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్టు ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోక ఉపాధి లేక రాజంపేట నియోజకవర్గం లో ఉన్న పరిశ్రమలు మూతపడిన అధికార ప్రతిపక్ష పార్టీలు కళ్ళుండి చూడనట్లు వ్యవహరించాలని కాబట్టే నందలూరు రైల్వే పరిశ్రమ, ఆల్విన్ పరిశ్రమ లు మూతపడిన వాటి స్థానంలో ప్రత్యామ్నాయ పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో పాలకులు చిత్తశుద్ధి లేకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాదిమంది ఉపాధి పోగొట్టుకున్నారని ఇప్పటికైనా వాటి స్థానంలో ప్రత్యామ్నాయ పరిశ్రమలు ఏర్పాటు చేసి చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కుటుంబాలను వదిలి గల్ఫ్ దేశాలకు వెళ్లి నానా అవస్థలు పడుతున్న యువతకు స్థానికంగానే ఉపాధి దొరుకుతుందని అన్నారు అలాగే ఈ ప్రాంతం లో గత మూడు దశాబ్దాల క్రితం శంకుస్థాపన చేసిన గాలేరు నగరి ప్రాజెక్టు ఇప్పటికీ రెండు తట్టలు మట్టి మాత్రమే తీసి ఆ ప్రాజెక్టును గాలికి వదిలేసారని కావున వెంటనే ఆ ప్రాజెక్టుకు పూర్తి నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని రైతాంగం నిత్యం పంటలు పండించుకోవడానికి అవకాశాలు కల్పించాలని వారు అన్నారు కేవలం 4 కోట్లు డబ్బుల కేటాయించకుండా అలాగే ఇసుకాసురుల ధన దాహానికి అన్నమయ్య ప్రాజెక్టు వరద పాలైపోయిన మూడు సంవత్సరాలైనా సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారని సత్వరమే ప్రాజెక్టు నిర్మాణం చేయాలని కడప చెన్నై నేషనల్ హైవే పనులు వేగవంతం చేసి రహదారి ప్రమాదాలను నివారించాలని ఈ జిల్లాలో ఉన్నటువంటి దేవస్థానాలను పర్యాటక రంగాలను అభివృద్ధి చేసి టూరిస్ట్ హబ్ గా చేయాలని రాజంపేట పట్టణంలో ట్రాఫిక్ పెరిగినందున ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు వీటితో పాటు ఈ జిల్లాలో లభ్యమయ్యే సహజ వనరుల ద్వారా హార్టికల్చర్ పంటల ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఈ జిల్లాలో మూతపడినటువంటి పరిశ్రమల ప్రత్యామ్నాయ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని హంద్రీనీవా సుజల స్రవంతి పనులు వేగవంతం చేసి రైతాంగానికి నీరు అందించాలని దానితోపాటు వెలిగల్లు జూరికోన ప్రాజెక్టుల కుడి ఎడమ కాలువలు సత్వరమే పూర్తిచేయాలని ప్రపంచ ప్రఖ్యాతిగాంచినటువంటి మంగంపేట బైరటీస్ దొంగల నుండి కాపాడాలని ఈ జిల్లాలోని లభించే ఎర్రచందనం ఆధారిత పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఓబులవారిపల్లి కృష్ణపట్నం రైలు మార్గంలో ప్రజా రవాణా కొరకు రైలును నడపాలని కడప బెంగళూరు రైల్వే లైను పాత అలైన్మెంట్ ప్రకారం రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ జిల్లాలోని అధికార పార్టీ నాయకులూ కూడా ఆలోచన చేసి ఈ జిల్లా అభివృద్ధి కొరకు పాటుపడాలని వారు కోరారు ఈ సంతకాల కార్యక్రమం లో కాకతీయ విద్యా సంస్థల అధినేత పోలా రమణారెడ్డి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం శివరామకృష్ణదేవరా పట్టణ కార్యదర్శి ఈ సికిందర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూల భాస్కర్ మహాదేవయ్య హెల్పింగ్ హాండ్స్ నాయకులు రమణ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు సుబ్బనర్సారెడ్డి టైల్స్ వర్కర్ సీనియర్ నాయకులు జమాల్ భాష నాయకులు రమణ సాయి పెంచలయ్య బాబా జాన్ వెంకటేష్ మహేష్ తదితరులు పాల్గొని ప్రజానీకం వద్ద జిల్లా సమగ్ర అభివృద్ధికై పదివేల కోట్లు కేటాయింపు కొరకు సంతకాల సేకరణ నిర్వహించారు

# మాజీ సీఎం జగన్ వ్యవహారశైలి ప్రజాస్వామ్యానికి ప్రమాదం

**ప్రజలు ఛీకొట్టిన వైసిపి అధినేతకు బుద్ధి రాలేదు**

**ఫ్యాక్షన్ రాజకీయాలను కూటమి ప్రభుత్వం సహించదు**

**రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ వ్యాఖ్యలు**




మదనపల్లె, జూన్ 20,మనం న్యూస్. వైఎస్ఆర్సిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహార శైలి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని,ఏపిలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తేలా మాజీ సీఎం వివాదాస్పద యాత్రలు చేస్తున్నారని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ ఆరోపించారు.శుక్రవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య రాజకీయాల్లో హింసకు స్థానం లేదన్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కమ్మ సామాజిక వర్గాన్ని వేధించి ఇతర వర్గాలకు దూరం చేసి,నేడు ప్రేమ వలగ బోసిన ప్రజలెవ్వరు నమ్మరన్నారు.ఏపిలో కక్ష్య రాజకీయాలను రాష్ట్ర ప్రభుత్వం ఉపేక్షించదన్నారు.గతంలో ధర్మవరం పర్యటన లోను,హెలికాప్టర్ చెడిపోయిన సమయంలోను నిబంధనలకు వ్యతిరేకంగా,వేరే రూటులో వెళ్ళి వివాదాస్పదం చేశారని,పొగాకు రైతుల పరామర్శకు అనుమతి తీసుకుని అక్కడకు వేలాది మందిని తరలించి శాంతిభద్రతల సమస్యగా మార్చి వివాదాస్పదం చేశారని,సత్తెనపల్లిలో బెట్టింగులో డబ్బులు పెట్టి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి విగ్రహావిష్కరణకు వెళ్లి ఇద్దరి మరణానికి కారణమయ్యారని ఆరోపించారు.వారిని కనీసం పరామర్శించకుండా వెళ్ళిపోయి మానవత్వాన్ని మంటకలిపారని నిప్పులు చెరిగారు. వైసిపి నాయకుల తాటాకు చప్పులకు భయపడేది లేదని,తెలుగుదేశం పార్టీ,కార్యకర్తలు క్రమశిక్షణతో మెలుగుతున్నారని,కార్యకర్తల మౌనాన్ని చేతగానితనంగా భావించవద్దని హెచ్చరించారు.ఇదే పద్ధతిలో ముందుకు సాగితే వైసిపీ పార్టీని అందరూ వీడి ఆఖరుకి ఒక్కడివే మిగిలిపోతావని హెచ్చరించారు.ఫ్యాక్షన్ రాజకీయాలను పెంచి పోషిస్తున్న వైయస్ఆర్సీపీని,ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాజకీయాల నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.ఇకనైనా జగన్మోహన్ రెడ్డి ఇలాంటి విధానాలు విడనాడి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నరసింహా రెడ్డి,మనోహర్ రెడ్డి,రామాంజులు,రామచంద్ర నాయుడులు పాల్గొన్నారు.



# దళిత సర్పంచును అవమానించిన కూటమి ఎమ్మెల్యే పైచర్యలు తీసుకోవాలని.సిపిఎం డిమాండ్

చౌడేపల్లి జూన్ 20 మనం న్యూస్: పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం లోని స్థానిక బస్టాండ్ నందు సిపిఎం డాక్టర్ చంద్ర ఆద్వర్యం లో నిరసనలు చేశారు.దళితుడు కాబట్టి స్టేజ్ ఎక్కొద్దు అన్న ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఏపీలో దళిత సర్పంచ్ను అవమానించిన కూటమి ఎమ్మెల్యే పార్థసారథి ఆదోని కూటమి ఎమ్మెల్యే నిర్వహించిన సదస్సులో మొదటగా సర్పంచ్ను వేదికపైకి రావాలని ఆహ్వానించిన ఎమ్మెల్యే అతను ఒక ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తి అని పక్కనే ఉన్న టీడీపీ నాయకురాలు వారించడంతో వేదిక కిందే ఆపేసిన కూటమి ఎమ్మెల్యే పార్థసారథి. వీరిపై ప్రభుత్వం చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్ర, మొబైల్ షాప్ వాసు తదితరులు పాల్గొన్నారు

## బోయకొండ గంగమ్మకు బంగారం గిన్నెబొట్టు బహుకరణ




చౌడేపల్లి జూన్ 20 మనం న్యూస్: శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు దాత బంగారం గిన్నె బొట్టును బహుకరించారు చౌడేపల్లి కి చెందిన నాగేశ్వరరావు దంపతులు దాదాపు రూ 35 వేలు విలువ చేయు బంగారం గిన్నె బొట్టును ఈవో ఉప కమిషనర్ ఏకాంబరంకు అందించారు ఈ సందర్భంగా అమ్మవారికి అలంకరించారు దాతలను ఆలయం మర్యాదలతో అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి ఘనంగా సత్కరించారు ఆలయ అధికార సిబ్బంది పాల్గొన్నారు

## చంద్రగిరి ఎక్స్ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి భర్త కోసం చెవిరెడ్డి లక్ష్మి పూజలు




తిరుపతి రూరల్, జూన్ 20 (మనం న్యూస్) తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంట గ్రామంలో వెలసిన ప్రతినిత్యం యజ్ఞయోగాలతో పూజిస్తూ మహోన్నత శక్తులు కలిగిన శ్రీ శక్తి చాముండేశ్వరీ దేవి అమ్మవారి ఆలయంలో చెవిరెడ్డి లక్ష్మీ తన భర్త చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అతిత్వరగా బెయిల్ మంజూరు అయి తిరిగి ప్రజాసేవలో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ, పెద్ద సంఖ్యలో మహిళలతో కలిసి శ్రీ శక్తి చాముండేశ్వరి అమ్మ వారికి శుక్రవారము రాహుకాల అభిషేకము, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏనాడు మద్యంను ప్రోత్సహించే వ్యక్తి కాదని అలాంటి వ్యక్తి పైన తప్పుడు కేసులు పెట్టడం ఆశ్చర్యంకరంగా ఉందని, ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేసే ప్రజా నాయకుడిగా ప్రజల ఆశీస్సులు తమ భర్తపై మెండుగా ఉన్నాయని ఆమె అన్నారు. తమకు న్యాయస్థానాల పైన పూర్తి నమ్మకం ఉందని కడిగిన ముత్యంలా అతి త్వరలో ఆయన బయటకు వచ్చి మరింత ప్రజాసేవ చేస్తారని ఆమె ఆశించారు. ఈ కార్యక్రమములో తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంట గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు వైష్ణవి మాతకు పంచామృతాభిషేకం



చౌడేపల్లి జూన్ 20 మనం న్యూస్: చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామానికి చెందిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం ఉదయాన్నే ఆలయ అర్చకురాలు శ్రావణి పంచామృత అభిషేకం చేశారు అనంతరం రంగురంగుల పూల అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ తీర్థప్రసాదాలు అందజేశారు పి ఎల్ కొత్తూరు గ్రామానికి చెందిన ఎర్రం రెడ్డి, మాధవి ఉభయ దారులు గా పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో ప్రేమ జంటకు పెళ్లి



చౌడేపల్లి జూన్ 20 మనం న్యూస్: మాల మహానాడు ఆధ్వర్యం లో ప్రేమ జంటకు వివా హం జరిగింది పెద్ద కొండా మరి కి చెందిన సుధాకర్ చారాలకు చెంది న శ్రావణి లు గత కొన్నాళ్లుగా ప్రేమించుకుంటున్నారు ఇరువురు పెళ్లి చేసుకోవాలని నిశ్చయించుకున్నారు దీంతో రెండు కుటుంబాల వారు అడ్డు పడతారనే ఉద్దేశంతో స్థానిక పోలీస్ స్టేషను ఆశ్రయించారు ఇరువురు మేజర్లు కావడంతో మాల మహానాడు సమక్షంలో వివాహం జరిపించారు పోలీస్ స్టేషన్కు సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రేమ జంటను కలిపారు మాల మహానాడు నాయకులతోపాటు శ్రావణి తండ్రి శంకరప్ప హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు కొత్తపల్లి మనీ నియోజకవర్గ ఇన్చార్జి కృపామని నాయకులు గుట్ట రెడ్డి శేఖర్ సురేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు ఇరువురి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## రీ-సర్వే పూర్తైన గ్రామాలలో వెబ్ ల్యాండ్ 2.0 లో జాయింట్ పట్టాదారులుగా నమోదు అయిన భూ యజమానులకు సంతోషకర సమాచారం

రాయచోటి జూన్ 20 మనం న్యూస్రీ సర్వే పూర్తి కాబడిన గ్రామముల యందు వెబ్ ల్యాండ్ 2.0 లో జాయింట్ పట్టాదారులుగా నమోదు కాబడిన భూ యజమానులు వారియొక్క భూములను విభజన చేయుటకు ప్రభుత్వంవారు నిర్దేశించిన 500 రూపాయల రుసుమును పూర్తిగా మినహాయించి ఉచితముగా ఈ సేవను పొందుటకు అవకాశము కల్పించియున్నారు దీనికి గాను కేవలము నామమాత్రపు దరఖాస్తు రుసుము 50 రూపాయలను గ్రామ సచివాలయము నందు చెల్లించి జూన్ 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకొనవలసినదిగా కోరుచున్నాము ఈ సదవకాశమును జాయింట్ పట్టాదారులు అందరూ ఉపయోగించుకుని జాయింట్ పట్టాలను విడివిడిగా విభజన చేయించుకోవలసినదిగా కోరుచున్నాము దీనివలన ప్రభుత్వసంక్షేమ పథకములైన "అన్నదాత సుఖీభవ" మరియు "తల్లికి వందనం" మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకములకు అర్హులుగా గుర్తించబడుదురు. "అన్నదాత సుఖీభావ" పథకములో ఇబ్బంది ఉన్నవారు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుంటే ప్రాధాన్యత ఇవ్వబడును

జిల్లా సంయుక్త కలెక్టర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆదర్శంగా నిలిచిన గురువులకు స్మరణీయ వీడ్కోలు



పీలేరు, జూన్ 20మనం న్యూస్: పీలేరు పట్టణంలోని అయ్యప్ప రెడ్డి కాలనీలో ఉన్న జడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో ఇటీవల ఐదుగురు ఉపాధ్యాయులు బదిలీఅయ్యారు. జానం సుజాత జీవశాస్త్రం సంపూర్ణమ్మ ఫిజికల్ డైరెక్టర్ శ్రీకళ జీవశాస్త్రం, సౌజన్య భౌతిక శాస్త్రం విజయ కుమారి సాంఘిక శాస్త్రం ఈ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేసి, విద్యార్థుల అభివృద్ధిలో ప్రముఖపాత్ర పోషించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వివిధ పాఠశాలలకు బదిలీ అయిన సందర్భంగా, జూన్ 20, శుక్రవారం పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయినీ ఫౌజియా బేగం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ ఉపాధ్యాయులు తమ విధులపట్ల అపారమైన నిబద్ధతతో పని చేశారు. విద్యార్థుల చైతన్యానికి, శ్రద్ధకు, శాస్త్రీయ ఆలోచనలకు బలం చేకూర్చారు. గత విద్యా సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో 92 శాతం ఉత్తీర్ణత సాధించడంలో వీరి పాత్ర అసాధారణమైనదని. వారి సేవలు పాఠశాల చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం బదిలీ అయిన ఉపాధ్యాయులకు శాలువాలుకప్పి, గంధం పూసి, పూల మాలలతో ఘనంగా సన్మానం నిర్వహించబడింది. బహుమతులు అందజేసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన సిబ్బంది విజయ కుమారి, ఇంద్రాణి, స్వప్నలత, ప్రసన్న లక్ష్మి, ఉమ, దీప, గంగయ్య, రామరాజు, బోధనేతర సిబ్బంది హారిక, అంజమ్మ పాల్గొన్నారు. ఇటీవలే పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు రేణుక, మనోరంజని, సుబ్రహ్మణ్య కుమారి, నాగరాణి, వసంత, లోకనాథ రెడ్డి లకు ఉత్సాహంగా స్వాగతం పలికారు. వీడ్కోలు సభలో విద్యార్థినీ విద్యార్థులు తమ భావోద్వేగాలను వ్యక్తపరిచారు. ఇన్నాళ్లుగా మమ్మల్ని ప్రేమతో బోధించిన ఉపాధ్యాయులు వెళ్లిపోతుండటం బాధగా ఉంది, అంటూ కొందరు విద్యార్థులు కన్నీరు కార్చారు. ఉపాధ్యాయుల పట్ల ఉన్న గౌరవం, ప్రేమను వారు వ్యక్తం చేశారు కార్యక్రమం ముగింపులో బదిలీ అయిన ఉపాధ్యాయులు కూడా తమ అనుభవాలను పంచుకుంటూ, పాఠశాల బోధనా సిబ్బందికి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు

## శ్రీకాళహస్తీశ్వరని దర్శించుకున్న రాష్ట్ర ఎస్టి సెల్ అధ్యక్షుడు దారు నాయక్.



శ్రీకాళహస్తి జూన్ 20, మనం న్యూస్, రాష్ట్ర ఎస్టి సెల్ అధ్యక్షుడు , టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎం దారు నాయక్ శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం సుబ్బయ్య, దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేయించారు. అనంతరం గురుదక్షిణామూర్తి వద్ద వేద పండితులచే ఆశీర్వచనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు ఏ ఈ ఓ మోహన్, పి ఆర్ ఓ రవి, టిడిపిపట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్, పట్టణ ఎస్టీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి రామయ్య, ఎస్టీ సెల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్ షర్మిల రెడ్డి సభను జయప్రదం చేయండి

**డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు**



శ్రీకాళహస్తి జూన్ 20, మనం న్యూస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి గారు జిల్లాల పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గానికి జూన్ 23వ తారీకు సోమవారం నాడు మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక హౌసింగ్ బోర్డ్ వద్దనున్న ఆర్ జి ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరుగు జిల్లా సమీక్ష సమావేశమునకు హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, ఉపాధ్యక్షులు శబరి రాజన్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, కోశాధికారి వేలు, , శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్, ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్, ఆసిఫ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్ బి ఐ ఆధ్వర్యంలో అన్నదానం.



శ్రీకాళహస్తి, జూన్ 20,మనం న్యూస్. శ్రీకాళహస్తి స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో కీ. శే.కామ్రేడ్ వై తారకనాథ్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తారక్ నాథ్ 21 వ వర్ధంతి సందర్భంగా శ్రీకాళహస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్, కోవనూరు , ఎ సి బి, స్కిట్, దేవస్థానం బ్రాంచ్ స్టాఫ్ సంయుక్తంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ జనరల్ సెక్రెటరీగా పనిచేస్తూ స్వర్గస్తులైన కీ.శే కామ్రేడ్ వై తారకనాథ్ యూనియన్ కు ఎనలేని సేవలు అందించారాని కొనియాడారు ఆయన జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరము పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, అందులో భాగంగా శ్రీకాళహస్తి ఎస్ బి ఐ మెయిన్ బ్రాంచ్ లో సుమారు రెండు వందలమంది పేదలకు అన్నదానం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో అవకతవకలపై డివై ఈవో విచారణ




కలకడ జూన్ 20 మనం న్యూస్: ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనం మరియు అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడంతో కడప ఆర్జెడి శామ్యూల్ డిఈఓ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు మదనపల్లి డివైఈవో లోకేశ్వర్ రెడ్డి శుక్రవారం పాఠశాలలో విచారణ చేపట్టారు మధ్యాహ్నం భోజనంలో పురుగులు వచ్చాయని మరియు పాఠశాల అభివృద్ధి నిధులు అవకతవకలు జరిగాయని పాఠశాల చైర్మన్ రమేష్ నాయుడు ప్రిన్సిపాల్ మలంసావలిపై ఆరోపణలు చేసారు దీంతో డి వై ఈ ఓ పాఠశాల కమిటీ సభ్యులు ఉపాధ్యాయులతో వేరువేరుగా విచారణల చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు ప్రిన్సిపాల్ మలంషావలి ఇటీవల బదిలీపై వెళ్లారు మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ నిర్వహించి మెనూ పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి మునీంద్ర నాయక్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## లా సెట్ లో మండల టాపర్‌గా అంజిమేటి మునికుమార్

**కలలు కనాలి వాటి సాకారం కోసం**

**అహోరాత్రులు నిద్రాగారాలు మానాలని సూచించిన అంజిమేటి**



చిన్నగొట్టిగల్లు జూన్ 20మనం న్యూస్: ఈ ఏడాది 2024-25వ సంవత్సరంలో వెలువడిన లా సెట్ ప్రవేశ ఫలితాలల్లో దిగవూరు పంచాయతీ కుమ్మర పల్లికి చెందిన అంజిమేటి మునికుమార్ 82మార్కులు సాధించి చిన్నగొట్టిగల్లు మండలంలో టాపర్ గా నిలిచారు. శుక్రవారం భాకారాపేట స్థానిక విలేకరుల సమావేశంలో అంజిమేటి మునికుమార్ మాట్లాడుతూ లా సెట్ ఫలితాలల్లో చిన్నగొట్టిగల్లు మండల స్థాయిలో ప్రథమ ర్యాంక్ ను సాదించడం తనకేంతో సంతోషం గా ఉందన్నారు. న్యాయ శాస్త్రం లో పట్టాను పొంది లాయర్ గా స్థిర పడతానన్నారు. ఈ రోజుల్లో న్యాయం కోసం ఎంతో మంది పోరాడుతున్నారన్నారు. అలాంటి వారందరికీ నా వంతు సహాయం అందిస్తాన్నన్నారు. విద్యను సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. అలాంటి విద్యను సాధించి తమ భవిష్యత్తు కలల ను సాకారం చేసుకోవాలన్నారు. అందుకోసం అహోరాత్రులు నిద్రాగారాలు మానుకొని శక్తి వంచన లేకుండా శ్రమించాలని విద్యార్థులుకు సూచించారు. అనంతరం కుమ్మరి పల్లి గ్రామస్థులు తో పాటు బంధు మిత్రులు అంజిమేటి మునికుమార్ కు అభినందనలు తెలిపారు.

## దైనందిన జీవితంలో యోగా ఒక దివ్యౌశథం.



కలికిరి జూన్ 20 మనం న్యూస్ : దైనందిన జీవితంలో యోగ శారీరక మానసిక ఆరోగ్యానికి దివ్యౌషధంగా ఉపయోగపడుతుందని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఆర్ అరుంధతి పేర్కొన్నారు. స్థానిక మండల పరిధిలోని గుట్టపాళెం లో యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఆర్. అరుంధతి ఆధ్వర్యంలో శుక్రవారం సచివాలయ సిబ్బంది, మరియు గ్రామ ప్రజలతో యోగాసనాలు వేయించారు. ప్రతి రోజూ 30 నిమిషాలు యోగాసనాలు వేయడం ద్వారా శారీరక, మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిమ్మారెడ్డి, ఎం.ఎస్.కే నిర్మల,వెల్ఫేర్ అసిస్టెంట్ అరుంధతి, ఏ.ఎన్.ఎం రమాదేవి,ఎం.ఎల్.హెచ్.పీ క్రిష్ణ కుమారి, వీ.ఆర్.వో దశరథ,అంగన్వాడీలు, ఆశావర్కర్లు, సంఘమిత్రలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజ్యాభివృద్ధి రెవిన్యూతోనే సాధ్యం

**తహసీల్దార్ జనార్ధన్ రాజు**

**చిన్నగొట్టిగల్లులో ఘనంగా రెవిన్యూ దినోత్సవ వేడుకలు**



చిన్నగొట్టిగల్లు జూన్ 20మనం న్యూస్: రాజ్యభివృద్ధికి రెవిన్యూతోనే సాధ్యమని తహసీల్దార్ జనార్దన్ రాజు అన్నారు. శుక్రవారం తహసీల్దార్ జనార్దన్ రాజు ఆధ్వర్యంలో రెవిన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ రాజు మాట్లాడుతూ భూమి పరిపాలన యొక్క చరిత్ర రాజులు మరియు రాజ్యాలు యొక్క పురాతన రోజులకు చెందిందన్నారు. మగధ సామ్రాజ్యం నుండి మొఘలుల సామ్రాజ్యం వరకు అన్ని రాజ్యాలు భూమి శిస్తూ పై ఆధారపడే రాజ్య పాలన సాగించాయన్నారు. రెవిన్యూ డిపార్టుమెంటులో రెవెన్యూ కమిషనర్ తన పనితీరులో రెవెన్యూ బోర్డ్ సహాయపడిందన్నారు కార్యదర్శి, బోర్డ్ ల్యాండ్ రెవిన్యూ మరియు ఇరిగేషన్ బ్రాంచ్, కమిషనర్కు సహాయపడతారన్నారు జిల్లా స్థాయి జిల్లా కలెక్టర్లు వద్ద జిల్లా రెవిన్యూ అధికారులు ఆదాయం మరియు పరిపాలనా కార్యక్రమాలను ప్రదర్శించాలన్నారు. డివిజనల్ లెవల్లో రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు మరియు సబ్ కలెక్టర్లు, తహశీల్ లెవల్లో, తహశీల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, గిర్వార్స్ అఫ్ ఫిర్కా / సర్కిల్ స్థాయిలో, విలేజ్ ఆఫీసర్లు (కరణం/ వి ఆర్ ఓ / విలేజ్ సర్వెంట్స్ విలేజ్ లెవెల్లో కలెక్టర్ కు సహాయపడ్డాతారన్నారు. అనంతరం కేక్ ను కట్ చేసి పంచి పెట్టారు.

## నిరసన కార్యక్రమం విజయవంతం చేయండి

**కిరణ్ కుమార్**




సోమల జూన్20 మనం న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగం గా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం మరియు నిరుద్యోగ భృతి ఇస్తాం అని సంవత్సర కాలంగా మోసం చేస్తున్నందుకు ఈ నెల 23వ తేదీన సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని పుంగనూరు నియోజకవర్గం ఆ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు కిరణ్ కుమార్ పిలుపు ఇచ్చారు. మండలం లోని కందూరు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం 9.30 గంటలకు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అనంతరం జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు యువ నాయకులు శివ చింటూ (బద్రీనాథ్) తో పాటు పలువురు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమం జయప్రదం చేయండి

**ఎంపీడీవో భానుమూర్తి రావు**



కలికిరి జూన్ 20 మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కలికిరి మండలంలోని 14 గ్రామ పంచాయతీ లలో యోగాంధ్ర (2025) కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీడీవో భానుమూర్తి రావు ఆదేశించారు. శనివారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల ప్రతి గ్రామ పంచాయతీ లో యోగా ట్రైనర్స్ తో యోగాసనాలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామాల్లోని ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కేశువులు రెడ్డి కుటుంబని అన్ని విధాల ఆదుకుంటాం

**ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డా.వి.ఎం థామస్**



వెదురు కుప్పం:మనం న్యూస్ జూన్ 20:వెదురు కుప్పం మండలం ఆలమడుగు గ్రామంలో మొన్నటి రోజున జరిగిన కర్ణాటక రాష్ట్రం లో హుస్కోట వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో మృతి చెందిన వెదురుకుప్పం మండలం ఆళ్ళమడుగు గ్రామనికి చెందిన కే.కేశువులు రెడ్డి, కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులను ఓదార్చిన ప్రభుత్వ విప్ మరియు జీడీ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్, తెలుగుదేశం పార్టీ నుంచి 5 లక్షల రూపాయలు హార్దిక సహాయం మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వైద్య ఖర్చులు త్వరలో మంజూరు. చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం నాయకులు మండల అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి,సుధాకర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, భాస్కర్ నాయుడు, భాస్కర్ రెడ్డి, మహేష్, చిన్నంరెడ్డి, విజయసింహారెడ్డి, నాగరాజు రెడ్డి, నాగిరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు దామోదర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న టిడిపి నాయకులు**

**ఎన్టీఆర్ ట్రస్ట్ కు రక్తదానం**





తిరుపతి జూన్ 20 మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను తిరుపతి టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు . తిరుపతి టిడిపి నాయకులు కేక్ కట్ చేసి ఒకరి నొకరు తినిపించుకుని ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు . సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి పుట్టినరోజు సందర్భంగా ఆ ట్రస్ట్ కు అనేకమంది దానం చేశారు . ఆంధ్రప్రదేశ్ క్లీనింగ్ మరియు బ్యూటిషన్ చైర్మన్ సుగుణమ్మ , తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి , రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిడిపి తిరుపతి పట్టణ అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ , బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం , దంపూరి భాస్కర్ యాదవ్, సత్తు మధుసూదన్ యాదవ్, ఆముదాల తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు .

## కుల మతాలు అతీతంగా గోవింద ధామంకు విరాళం...!

**ఎస్ అహ్మాద్ భాష**



చంద్రగిరి జూన్ 20 మనం న్యూస్ : కుల మతాలకు అతీతంగా రిటైర్డ్ అగ్రికల్చర్ అధికారి ఎస్ అహమ్మద్ భాష చంద్రగిరిలో స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రతిష్టాత్మకంగా స్వర్ణముఖి నది తీరాన మహా ప్రస్థానం గోవిందం ధామం నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా హిందూ ముస్లిం బాయ్ బాయ్ అని చాటి చెప్పిన ఎస్ అహ్మాద్ భాష. విరాళం చెక్కును గోవిందధామం కమిటీ నెంబర్లు కు అందజేశారు. మత సామరస్యాన్ని పెంపొందించారని ఈ సందర్భంలో కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రమేష్ రెడ్డి నాగరాజు నాయుడు, గౌస్ బాషా, స్వర్ణముఖి మహిళా పరస్పర సహకార సంఘం సీఈవో సంగీతం విశ్వనాధ్, డాక్టర్ కె పి ఎస్ వాసు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వం 11 వసంతాల విజయోత్సవ సంబరాలు



కలికిరి జూన్ 20 మనం న్యూస్ :గౌరవ ప్రధానమంత్రి వర్యులు నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం 11 వసంతాలు పూర్తి చేసుకున్న సంధర్భం పురస్కరించుకుని కలికిరి భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో బీజేపీ మండల అధ్యక్షులు కే. కుమార్ ఆధ్వర్యంలో 11 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం లో చేపట్టిన వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు మరియు సాధించిన విజయాలను వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో పెరిగిన మన దేశ గౌరవ ప్రతిష్టలు భారతీయులందరికీ గర్వకారణమని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో భారతావని "వికసిత్ భారత్ " గా రూపుదిద్దుకుని ప్రపంచంలో ఆర్థికంగా నాలుగో అతి పెద్ద దేశంగా ఉద్భవించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పులి రెడ్డి నరేంద్ర కుమార్ రెడ్డి ,వ్యక్తి గత కార్యదర్శి ఎం. క్రిష్ణప్ప , నారద రెడ్డి , జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడే పల్లి పిల్లా స్వామి నాయక్ , ఆలకుంట గణేష్ మదనపల్లి బీజేపీ అధ్యక్షులు వెంకటరమణ రెడ్డి గారు,వాల్మీకిపురం బీజేపీ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ ,కలికిరి మండల బీజేపీ ఉపాధ్యక్షులు రవీంద్ర రెడ్డి, సైఫుల్ల,సుధాకర్ గౌడ్ ,నాగభూషణం ,కలికిరి మండలం బీజేపీ జనరల్ సెక్రటరీ బి.మురళీకృష్ణ ,శ్రీనివాసులు ,వాల్మీకిపురం బీజేపీ జనరల్ సెక్రటరీ విష్ణు చైతన్య పాల్గొన్నారు.